COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 04 మే, 2020.**

మద్యం అమ్మకాలు ఆపాలి

నేటి నుండి మద్యం విక్రయాలు పునః ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ వ్యతిరేకిస్తున్నది. లాక్ డౌన్ నేపథ్యంలో ప్రజలకు కనీసం నిత్యజీవిత వస్తువులు కూడా దొరక్క నానా అవస్థలు పడుతున్నారు. దానికి కావాల్సిన ఏర్పాట్లు మాత్రం లోపభూయిష్టంగా ఉన్నాయి. ఇచ్చిన హామీలు అమలు జరగడం లేదు. మరోవైపు ఉపాధి లేదు. ఆదాయం లేదు. ఇలాంటి స్థితిలో మద్యం అమ్మకాలు అంత అర్జెన్సీ ఏమొచ్చింది? పూర్తిగా ప్రభుత్వ ఆదాయం దృష్టిలో పెట్టుకొని ప్రోత్సహించటం పెద్ద తప్పిదం అవుతుంది. అలాగే ఇప్పుడు ఇండ్ల దగ్గర కుటుంబాల ప్రశాంతతకు భంగం కలిగిస్తుంది. సాధారణ ప్రజలు దీనివల్ల ఎక్కువ నష్టపోతారు. మహిళల అవస్థలు ఇంకా పెరుగుతాయి. కాబట్టి తక్షణం ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. కనీసం మే నెలాఖరు వరకు అయినా అమ్మకాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి